# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 192 | వరంగల్ | ఆదివారం, 19 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




## మహిళల సాధికారతపై నిజమైన నిబద్ధత ఎవరిది?

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** మహిళల సాధికారత, నియోజకవర్గాల పునర్విభజన భారత ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమైన అంశమని మాజీ ఎంపీ సీతారాం నాయక్ తెలిపారు. దేశంలో మహిళలకు 33% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఈ దేశాన్ని 64 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పాలనలో బిల్లులు పెట్టి అమలు చేయక మహిళలను మోసం చేసిందన్నారు. ఎన్ని కారణాలు చెప్పినా చివరికి సాధించేది మహిళలకు 33% రిజర్వేషన్, ఢిలిమిటేషన్. ఈ బిల్లును ఆపడానికి అది కాదు, ఇది కాదు అని సాకులు చెప్పి, బిల్లును సమర్థించక కాంగ్రెస్ పార్టీ రాజకీయ చరిత్రలో అపకీర్తితో పాటు మరో మాయని మచ్చ మూట కట్టుకుంది.

# 7 రోజుల పాటు సంక్షేమ వారం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు అన్నారు.శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల లో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాల్లో, విద్యాలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు.విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాల్లో మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, వసతులపై చర్చించాలని సూచించారు.స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడి బాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్నీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాల్లో, వసతి గృహాల్లో వంట గది, పారిశుద్ధ్యం, మరమ్మతు పనులు చేపట్టాలని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ అంబికా సోనీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, ఇంచార్జి డీఆర్డీఓ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే జడ్పిటిసి, ఎంపీటీసీ
# ఎన్నిక నగారా!

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మరోసారి తెలంగాణలో ఎన్నికల నగరా మోగనుంది. గత డిసెంబర్ నెలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పూర్తి కాగా.. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నిక లు కూడా నిర్వహించారు. తాజాగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేసింది. మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూలై 10 నుండి 2026 ఫిబ్రవరి 5 వరకు సమీకరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగనుంది.





# WANTED
# విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** పార్లమెంటు లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకి వ్యతిరేకంగా ఓటు వేసి బిల్లు అడ్డుకోవడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో ప్రతిపక్ష కాంగ్రెస్ దిష్టి బొమ్మను నాయకులు దహనం చేశారు. పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి మాట్లా డుతూ.. దేశంలో పురుషులకు సమానంగా స్త్రీలు ఎదగాలని వారికి మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడితే ప్రతిపక్ష కాంగ్రెస్ స్వార్థపూరిత కుతంత్రా లతో అడ్డుకోవడం సరికాదన్నారు. మహిళలకు మేలు జరిగితే భారతీయ జనతా పార్టీని ఎప్పటికీ కూడా అధికారం లేకుండా చేయలేమని భావించి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చట్టం గతంలోనే ఉందని దానికి అనుకూలంగా పునర్విభజన జరపాలని బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్ గౌడ్, జిల్లా కార్య దర్శి దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కడుదుల నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి లు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్,మండల కార్యదర్శి ఈర్ల రాజు, పెంతల మహేందర్ పాల్గొన్నారు.



# వాహనదారులు నిబంధనలు పాటించండి

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** పాలకుర్తిలో ''Alive" కార్యక్రమాన్ని రాజు చౌరస్తాలో నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి "Arrive Alive Champion" స్టికర్లను ఎస్సై పవన్ కుమార్, సిబ్బంది అతికించారు. వాహనదారులు నియమాలను కచ్చితంగా పాటిస్తున్న వారిని అభినందించి, ఇతర వాహనదారులను కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించామన్నారు. రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- **సోషల్ వాయిస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంగళంపల్లి రాజు**

**పాలకుర్తి, జనగామ :** సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'రన్ విత్ బ్యాగ్ ' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి రేపటి ఆరోగ్యవంతమైన భవిషత్తుకు పునాది వేద్దామని మంగళంపల్లి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో Run with bag అనే లోగో ను జిల్లాలోని ప్రముఖు లతో ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్ర మంలో DRDA ఆఫీసర్ నూరుద్దీన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, అబ్బాస్, అరవింద్ పాల్గొన్నారు.





# ప్రజల సౌకర్యార్థం చలువ పందిళ్లు

- **వేసవిలో చొరవ తీసుకున్న డీలర్ రమేష్**
- **హర్షం వ్యక్తం చేస్తున్న రేషన్ లబ్ధిదారులు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వం ప్రజల కు ఈసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తూ ఉంది. దీంతో ప్రజలు రోజంతా రేషన్ దుకాణాల వద్ద మూడు సార్లు వేలిముద్రలు పెట్టి తమ కోట బియ్యాన్ని తీసుకెళుతున్నారు. ప్రస్తుతం ఉదయమే ఉక్క పోత, ఎండలు మండిపోతున్నాయి. దీంతో వేసవి తాపాన్ని వారు తట్టుకోలేకపోతున్నారు. ఈ విషయాన్ని గమనించిన పాలకుర్తి రేషన్ షాప్ డీలర్, సీనియర్ జర్నలిస్ట్ కమ్మగాని రమేష్ గౌడ్ లబ్ధిదారుల కోసం ప్రత్యేకంగా చలువ పందిళ్లను ఏర్పాటు చేయించారు. దుకాణం బయట చలువ పందిళ్లతో పాటు నీడ నిచ్చే పరదాలను సైతం ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలి ముద్రలు వేసే సమయంలో నిమిషాలపాటు వేచి ఉండే క్రమంలో వాటి నీడన కూర్చుని సేద తీరుతున్నారు. తమ సౌకర్యార్థం డీలర్ ప్రత్యే కంగా ఇలాంటి పరదాలు, పందిళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని లబ్ధిదారు లు చెబుతున్నారు.

# నూతన పైపు లైన్ ఏర్పాటు పనుల మొదలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో నూతన పైప్ లైన్ ఏర్పాటు పనులు మొదలయ్యాయి. పంచాయతీ సిబ్బంది ఓ కాలనీలో రహదారి వెంబడి గుంతల తవ్వకా లతో చర్యలు చేపట్టారు. ఈ పైప్ లైన్ ఏర్పాటుతో కాలనీవాసులకు సక్రమంగా తాగునీటి సరఫరా జరుగుతుందని సర్పంచి మాచర్ల స్వరూప తెలిపారు.



# ఎంసీహెచ్ వద్ద అన్నదానం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో యాదాల షారోన్ మరియు సాషా అమెరికా వాస్తవ్యులు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ చెంపకిల్స్ హాస్పిటల్ దగ్గర అన్నదానం చేశారు. కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ ఫౌండర్ తుంగ కౌశిక్, నీలం శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీకి గుణపాఠం తప్పదు

- **టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్**



**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళా సాధికారత మరియు సామాజిక న్యాయం విషయంలో కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవ లంబిస్తోందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనా రాయణ నాయక్ తీవ్రంగా విమర్శించారు. జన గామలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం బీజేపీ రాజకీయ కుతంత్రమేనని, ఇది మహిళలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. 2023లో ఆమోదం పొందిన బిల్లును వివాదాస్పదం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.డీలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడం లేదని, మహిళా రిజర్వేషన్లలోనూ బీసీ మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన బీసీ కులగణన కార్యక్రమం దేశానికే మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. బీసీల సంఖ్యను శాస్త్రీయంగా తేల్చి, వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్‌తో పోల్చడం బీజేపీ నాయకుల కపట ప్రేమకు నిదర్శనమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రాజ్యాంగ హక్కుల కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని, సమానత్వం సాధించే వరకు కాంగ్రెస్ విశ్రమించ దని తెలిపారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ పాల్గొని మాట్లాడు తూ.. మహిళా బిల్లు అమలులో బీజేపీ అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్ల అసలు లక్ష్యమే దెబ్బతిం టోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో బీజేపీ విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341